స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి

మంత్రి పార్థసారథి



తుక్కులూరులో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి పార్థసారథి



బస్టాండ్ ఆవరణలో పరిసరాలను శుభ్రంచేస్తున్న తహసీల్దార్ ప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆనంద్‌బాబు

నూజివీడు: పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు మండలం తుక్కులూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. తుక్కులూరు కూడలిలో మానవహారంగా ఏర్పడి అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ స్వచ్ఛత, శుభ్రత ప్రజల జీవన విధానం కావాలన్నారు. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు రోడ్లపై, ముఖ్య కూడళ్లలో చెత్తవేయకుండా నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరేపల్లి శిరీష, సర్పంచి తొమ్మండ్రు బుజ్జి, జెడ్పీ సీఈఓ కె. సుబ్బారావు, డీఎల్‌పీఓ సుందరి, డీఎల్‌డీఓ వెంకటరత్నం, ఎంపీడీఓ చెన్నా రాఘవేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

ఆగిరిపల్లి: గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ పీఎస్వీ ప్రసాద్ సూచించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆనంద్‌బాబు, స్థానిక బస్టాండ్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేయించారు. మండలంలోని 25 పంచాయతీల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించామని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆనంద్ బాబు తెలిపారు.

ఒక్కో కార్యాలయం.. ఒక్కో చోట

- 100 కిలోమీటర్ల దూరంలో ఆర్టీఏ కార్యాలయం
- విద్య, వైద్య శాఖల కార్యాలయాలు దూరాభారం
- అన్ని కార్యాలయాలూ తిరువూరులోనే ఏర్పాటు చేయాలని వినతి



తిరువూరులో ఏర్పాటైన రెవెన్యూ డివిజనల్ కార్యాలయం :



తిరువూరులో నామమాత్రంగా ఉన్న ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయం

తిరువూరు: గత ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారు. ఆర్డీఓ కార్యాలయం మినహా ఇతర డివిజన్ స్థాయి కార్యాలయాలేవీ ఇంతవరకు ఏర్పాటు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా పునర్విభజన కాకముందు కృష్ణా జిల్లా నూజివీడు డివిజన్‌లో తిరువూరు నియోజకవర్గం ఉండగా, అన్ని డివిజనల్ కార్యాలయాలూ నూజివీడులోనే ఉండటంతో ప్రజలకు వెసులుబాటుగా ఉండేది. 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న నూజివీడులో డివిజన్ స్థాయి కార్యాలయాల్లో పనులు ఒక్క రోజులో పూర్తి చేసుకునే అవకాశం ఉండేది. డివిజన్ కేంద్రమైన తిరువూరులో ఏర్పాటు చేయాల్సిన పోలీస్ ఏసీపీ కార్యాలయాన్ని మైలవరంలో ప్రారంభించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ఉద్దేశ్యమేమిటో అర్థం కాని పరిస్థితి.

గన్నవరంలో రవాణా శాఖ కార్యాలయం

తిరువూరు డివిజన్‌లోని మోటారు వాహనాల యజమానులు, డ్రైవర్లు లైసెన్సులు పొందడానికి, రెన్యువల్‌కు, వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర పనుల నిమిత్తం రవాణా శాఖ కార్యాలయానికి 100 కిలోమీటర్ల దూరం వెళ్లక తప్పదు. గతంలో నూజివీడు ఎంవీఐ కార్యాలయం పరిధిలోని తిరువూరు నియోజకవర్గంలోని గ్రామాలను తిరువూరు డివిజన్ ఏర్పడిన తర్వాత ఇక్కడ రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేయకపోవడంతో గన్నవరం ఎంవీఐ కార్యాలయానికి అనుసంధానం చేశారు. తిరువూరు ప్రాంతం నుంచి కనీసం బస్సు సదుపాయం కూడా లేని గన్నవరానికి వెళ్లడం సామాన్యులకు వీలుకాని పరిస్థితి. పైగా ఒక రోజులో ఆ కార్యాలయంలో పనులు జరగక 2, 3 సార్లు తిరగాల్సి వస్తోందని వాహన చోదకులు వాపోతున్నారు. తిరువూరులో ఎంవీఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

డివిజనల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పటికో?

తిరువూరులో అన్ని శాఖల డివిజనల్ కార్యాలయాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు ప్రయత్నించకపోవడంతో ఒక్కో కార్యాలయం ఒక్కొక్క డివిజన్‌లో ఉన్న కారణంగా ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. వెంటనే ఇక్కడే అన్ని కార్యాలయాలూ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్యాలయాలున్నా ప్రయోజనం శూన్యం

డివిజన్ స్థాయి కార్యాలయాల ఏర్పాటులో భాగంగా ఉప విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని గదిలో ప్రారంభించారు. నందిగామ డీవైఈఓకు ఇక్కడ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించగా ఇంతవరకు ఒక్కసారి కూడా ఆయన తిరువూరు రాలేదు. ఆఫీసు సిబ్బందిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇద్దరిని ఉపయోగించుకుంటున్నప్పటికీ ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదు. ఇక్కడ డీవైఈఓ కార్యాలయం ఉన్నా తిరువూరు డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు సమావేశాలకు, వివిధ పనులకు 50 కిలోమీటర్ల దూరంలోని నందిగామ వెళ్లక తప్పని పరిస్థితి. తిరువూరు డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీఓ) గా నియమితులైన శ్యామలకు 100 కిలోమీటర్ల దూరంలోని విజయవాడ డివిజన్‌లో అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారంలో ఒకటి, రెండు రోజులు కూడా ఇక్కడ విధులు నిర్వహించే అవకాశం ఉండట్లేదు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని డీడీఓ కార్యాలయం అలంకారప్రాయంగా మారింది.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



మైలవరం: పేదల సంక్షేమానికి ఆద్యుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. రెడ్డిగూడెంలో ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. రెడ్డిగూడెం సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, అన్నదానం చేశారు. తొలుత స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ కూటమి సభ్యులు పాల్గొన్నారు. మైలవరంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎస్వీఎస్ కల్యాణ మండపంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు లంకా లితీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ద్వారకా తిరుమల దేవస్థానాల చైర్మన్, మైలవరం జమీందారు ఎస్వీ సుధాకరరావు తనయుడు ఎస్వీ నివృతరావు పాల్గొన్నారు. చంద్రాల గ్రామంలో సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

రెడ్డిగూడెంలో భూముల రీసర్వే



రీసర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ మాధురి

మైలవరం: వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రీ సర్వే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తిరువూరు డివిజన్ రెవెన్యూ అధికారి కె. మాధురి అన్నారు. రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి గ్రామంలో రీ సర్వేలోను శనివారం ఆమె పరిశీలించి మాట్లాడుతూ రైతులు, గ్రామస్తులు భూముల రీ సర్వేకు అధికారులకు సహకరించాలని కోరారు. సరిహద్దులు నిర్ణయించడం వలన ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తహసీల్దార్ జె. సుశీలాదేవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, మండల సర్వేయర్ మురళి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

23న మండల పరిషత్ సమావేశం

ఆగిరిపల్లి: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోళ్ల అనూష అధ్యక్షతన ఈనెల 23న నిర్వహిస్తామని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆనంద్‌బాబు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

విద్యుదాఘాతంతో దేవుని ఆవు మృతి



మైలవరం: జి.కొండూరులోని చెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో విద్యుదాఘాతంతో దేవుని ఆవు శనివారం మృతిచెందింది. ఆవు ఆలయం సమీపంలోని ట్రాన్స్‌ఫారమ్ వద్ద మేత మేస్తూ ఎర్త్ కోసం ఏర్పాటు చేసిన ఇనుప వైర్‌లకు తల రుద్దుకుని విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాన్స్‌ఫారమ్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కూరగాయల సాగుపై ఆసక్తి



కోటపాడులో సొరకాయల సాగు



మార్కెట్‌కి తరలించడానికి సిద్ధంగా ఉన్న సొరకాయలు

చాట్రాయి: కూరగాయల సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వస్తున్న కూరగాయల సాగు రైతన్నలను ఆదుకోవడమే ఇందుకు కారణం. పెరుగుతున్న జనాభాకు తగినంత కూరగాయలు సరఫరా లేకపోవడంతో మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతోంది. మండలంలోని కోటపాడు, చీపురుగూడెం, చిన్నంపేట, పోతనపల్లి, తుమ్మగూడెం, చిత్తపూరు చనుబండ, బూరుగుగూడెం గ్రామాల్లో సుమారు 350 ఎకరాల్లో సొర, వంకాయ, టమాటా, బెండ, మిరప, దొండ, కాకర తదితర కూరగాయలను రైతులు పండిస్తున్నారు. ఒక్క కోటపాడు నుంచి ఖమ్మం, వరంగల్, విజయవాడ, హైదరాబాద్ నగరాల నుంచి వ్యాపారులు వచ్చి కూరగాయాలను కొనుగోలు చేస్తున్నారు.

సబ్సిడీతో శాశ్వత పందిళ్లు

కూరగాయల సాగుకు శాశ్వత పందిళ్ల నిర్మాణానికి సిమెంట్ పోల్స్, జీఏ వైరుకు లక్ష రూపాయలు ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. మొదటి సంవత్సరం తక్కువ ఆదాయం వచ్చినప్పటికీ రెండో సంవత్సరం నుంచి ఖర్చు తక్కువతో ఆదాయం పెరుగుతుందని రైతులు చెబుతున్నారు.

సబ్సిడీతో విత్తన ఉత్పత్తి

హైబ్రిడ్ కూరగాయల విత్తన ఉత్పత్తి మల్చింగ్‌కి ఎకరానికి రూ 8 వేలు, ప్లాస్టిక్ మల్చింగ్‌కి రూ 6,400 రాయితీ ఇస్తోంది. సప్లయ్ తక్కువ, డిమాండ్ ఎక్కువగా ఉన్నందున రైతులు కూరగాయల సాగు చేయడం మంచిదని ఉద్యాన శాఖాధికారి హేమ చెబుతున్నారు.

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు భవనం పరిశీలన



తాత్కాలిక భవనాన్ని పరిశీలిస్తున్న ఆసీఫ్ హుస్సేన్

నూజివీడు: నూజివీడుకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తాత్కాలికంగా సిద్ధం చేసిన పట్టణంలోని ఎంప్లాయీస్ కాలనీలోని భవనాన్ని మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఆసీఫ్ హుస్సేన్ శనివారం పరిశీలించారు. ఈ భవనంలో తరగతి గదులు ఎన్ని ఉన్నాయి, విద్యార్థులకు సంబంధించి బాత్‌రూమ్‌లు, మంచినీటి సదుపాయం, గదుల విస్తీర్ణం తదితర వివరాలను నమోదు చేసుకున్నారు. ఏప్రిల్ నుంచి తరగతులు నిర్వహిస్తారని, ముందుగా ఐదో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. అనంతరం కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన ఏడెకరాల స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో రెండేళ్లలో శాశ్వత భవనాలు నిర్మిస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బీవీ సుబ్బారావు, కౌన్సిలర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మున్సిపల్ డీఈ, ఏఈ మారయ్య, సర్వేయర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



నూజివీడు: పట్టణంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 2007–08 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులందరూ సమావేశమై ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాము చదువుకున్న తరగతి గదులను కలియ తిరిగారు. చిన్ననాటి ముచ్చట్లను ఒకరికొకరు చెప్పుకున్నారు. ఆపదలో ఉన్న వారికి సాయం అందించాలని తీర్మానించారు. తమ క్లాస్‌మేట్‌లు కొందరు మృతిచెందగా వారి కుటుంబాలకు ఆర్థికసాయం చేయాలని నిర్ణయించారు. నూజివీడు ప్రాంత అభివృద్ధికి సమష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ ఫ్లావారెడ్డి, బ్రదర్ మోంటీ, రాజేష్, శ్యామ్, రామకృష్ణ, కేవీ శ్రీనివాస్, బాబూరావు, రాజ్యలక్ష్మి, కేథలిన్, కమల, జ్యోతి, సుబ్బలక్ష్మిలను సత్కరించారు. కార్యక్రమంలో ప్రస్తుత ప్రిన్సిపాల్ బ్రదర్ చిన్నపరెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా తరలిపోతున్న వృక్ష సంపద



చెవుటూరు శివారులో వాగు పోరంబోకు భూమిలో ఉన్న వేప చెట్టును నరుకుతున్న కూలీలు



వాగు పోరంబోకు భూమిలో గతంలో నరికిన వేప చెట్లు (ఫైల్)

- వాగుల్లో చెట్లను నరకి తరలిస్తున్న అక్రమార్కులు
- కన్నెత్తిచూడని ఇరిగేషన్, రెవెన్యూ, అటవీశాఖ అధికారులు
- కలప అక్రమ రవాణా వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం

జి.కొండూరు: అధికార పార్టీ పెద్దల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మట్టి, నీరు, చెట్టు, పుట్ట అనే తేడా లేకుండా సహజ వనరుల దోపిడీలో పోటీపడుతున్నారు. జి.కొండూరు మండల పరిధి చెవుటూరు గ్రామ శివారులోని వాగు పోరంబోకు భూమిలోని టేకు, వేప చెట్లను విడతల వారీగా నరికి అక్రమంగా తరలిస్తున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే..చెవుటూరు గ్రామ శివారులో కాకుమాను శ్రీనివాసరావు, కిలారు చిత్రజ పేర్లతో ఉన్న సర్వే నంబరు 60/2లో గల మామిడి తోట చుట్టూ ఉన్న 252 టేకు చెట్లను నరికి తరలించేందుకు టింబర్ డిపో నిర్వాహకులు గతంలో అనుమతి పొందారు. అయితే ఈ మామిడితోటలో వాగు పోరంబోకు భూమి కూడా కలిసి ఉంది. ఈ భూమిలో ఉన్న 32 టేకు చెట్లను అనుమతి లేకుండానే నరికి తరలించారని ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అంతటితో ఆగకుండా ఇదే వాగు పోరంబోకు భూమిలో ఉన్న వేప చెట్లను సైతం గతంలో నరికి తరలించగా.. మిగిలిన చెట్లను నరికి తరలించేందుకు శనివారం పనులను ప్రారంభించారు. ఈ చెట్ల నరికివేత వెనుక జి.కొండూరుకు చెందిన ఓ ప్రముఖ టీడీపీ నాయకుడి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నరికిన టేకు, వేప చెట్ల కలపను ఏలూరు జిల్లాకు చెందిన ఓ టీడీపీ ఎమ్మెల్యే తమ్ముడి డింబర్ డిపోకి తరలిస్తున్నట్లు సమాచారం. వాగులో ఉన్న చెట్లను నరికి బహిరంగంగా తరలిస్తుంటే ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ శాఖాధికారులు కన్నెత్తి చూడకపోవడంపై చెవుటూరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం



మూలపాడులో చెత్త, వ్యర్థాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సునీత శర్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు



మైలవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, పంచాయతీ సిబ్బంది

ఇబ్రహీంపట్నం: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దూరమవుతాయని ఎంపీడీఓ సునీతశర్మ, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు అన్నారు. మూలపాడు, గుంటుపల్లి గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను ఎత్తివేసి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు, ఇతర వ్యర్థాలు ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి చింతల భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మైలవరం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ అనూరాధ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మైలవరంలో అధికారులు, పంచాయతీ సిబ్బందితో శనివారం ర్యాలీ నిర్వహించి స్థానిక బస్‌స్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి, సర్పంచ్ జి. మంజుభార్గవి, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ రఫీ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. చంద్రాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి, మాజీ ఎంపీపీ జె.గంగాధరరావు రహదారుల వెంట మొక్కలు నాటారు. పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. మండలంలోని మొర్సుమల్లి, చంద్రగూడెం, పుల్లూరు, పొందుగల తదితర గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రలు జరిగాయి.

ముసునూరు: కాలుష్య సమస్యలు తొలగించి గ్రామాలను పచ్చదనం వైపు పయనింపజేసే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి నాంది పలికామని ఎంపీడీఓ జి.రాణి అన్నారు. అన్ని గ్రామ సచివాలయాల వద్ద సర్పంచ్‌ల అధ్యక్షతన శనివారం కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి మొక్కలు నాటారు. ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ పి.గంగాధర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఆంజనేయపురంలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచి, గ్రామస్తులు

గ్రామానికి సమీపంలోనే ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ముసునూరు: ముసునూరు గ్రామ సమీపంలోనే పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథిని కోరారు. ఈ మేరకు శనివారం ఆయన గ్రామ పార్టీ నేతలతో కలిసి మంత్రికి క్యాంపు కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. పేదల నివేశన స్థలాల కోసం వేగంగా చర్యలు చేపట్టాలని ఆయన మంత్రిని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల యూత్ కార్యదర్శి మానికల గంగాధర్, సభ్యులు బాబూరావు, ఏసుబాబు, కిశోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల్లో వాడే ముడిసరుకు పట్టివేత

విస్సన్నపేట: మత్తు పదార్థాల్లో వినియోగించే ముడి సరుకును ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విస్సన్నపేట మండలం కలగర రామచంద్రాపురంలో శనివారం స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడలో రాజశేఖరరెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు కలగర రామచంద్రాపురంలో బీమిరెడ్డి వెంకటరెడ్డి వద్ద 100 కిలోల మత్తు పదార్థాల్లో వినియోగించే ముడి సరుకు లభ్యమైంది. ముడి సరుకు ఎలా వినియోగిస్తారు, ఏ అవసరాలకు వాడతారనే అంశాలపై సైంటిఫిక్ ల్యాబ్ నుంచి వచ్చిన నివేదిక రావాల్సి ఉందన్నారు.

జేవీవీ డైరీ ఆవిష్కరణ



జేవీవీ డైరీ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ మాధురి

తిరువూరు: జన విజ్ఞాన వేదిక రూపొందించిన నూతన సంవత్సర డైరీని తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మాధురి శనివారం ఆవిష్కరించారు. ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు, మూఢ నమ్మకాలను పారదోలేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ఆమె అభినందించారు.

కార్యక్రమంలో జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరికృష్ణ, జిల్లా కార్యదర్శి రాంప్రదీప్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, సుదర్శన్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో భూముల రీసర్వే



రీసర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డీఓ మాధురి, తహసీల్దార్ సుశీలాదేవి

మైలవరం: వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రీ సర్వే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తిరువూరు డివిజన్ రెవెన్యూ అధికారి కె. మాధురి అన్నారు. రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి గ్రామంలో రీ సర్వేలోను శనివారం ఆమె పరిశీలించి మాట్లాడుతూ రైతులు, గ్రామస్తులు భూముల రీ సర్వేకు అధికారులకు సహకరించాలని కోరారు. సరిహద్దులు నిర్ణయించడం వలన ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తహసీల్దార్ జి. సుశీలాదేవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, మండల సర్వేయర్ మురళి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల్లో వాడే ముడిసరుకు పట్టివేత

విస్సన్నపేట: మత్తు పదార్థాల్లో వినియోగించే ముడి సరుకును ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విస్సన్నపేట మండలం కలగర రామచంద్రాపురంలో శనివారం స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడలో రాజశేఖరరెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు కలగర రామచంద్రాపురంలో బీమిరెడ్డి వెంకటరెడ్డి వద్ద 100 కిలోల మత్తు పదార్థాల్లో వినియోగించే ముడి సరుకు లభ్యమైంది. ముడిసరుకు ఎలా వినియోగిస్తారు, ఏ అవసరాలకు వాడతారనే అంశాలపై సైంటిఫిక్ ల్యాబ్ నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సాక్షి విలేకరి చంద్రశేఖర్‌కు నివాళి



చంద్రశేఖర్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

తిరువూరు: గంపలగూడెం మండల సాక్షి దినపత్రిక విలేకరి తాటికొండ చంద్రశేఖర్ అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. గంపలగూడెంలోని ఆయన స్వగృహంలో చంద్రశేఖర్ భౌతిక కాయాన్ని ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ శామ్యూల్, వైఎస్సార్ సీపీ నాయకులు కోట దాసు, కావూరి వినయ్‌కుమార్, టీడీపీ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి, సాక్షి విజయవాడ బ్యూరో ఇన్‌చార్జి వెంకట్రామిరెడ్డి, తిరువూరు నియోజకవర్గ పాత్రికేయులు సందర్శించి నివాళులర్పించారు.

ఒక్కో కార్యాలయం.. ఒక్కో చోట

- 100 కిలోమీటర్ల దూరంలో ఆర్టీఏ కార్యాలయం
- విద్య, వైద్య శాఖల కార్యాలయాలు దూరాభారం
- అన్ని కార్యాలయాలూ తిరువూరులోనే ఏర్పాటు చేయాలని ప్రజల వినతి



తిరువూరులో ఏర్పాటైన రెవెన్యూ డివిజనల్ కార్యాలయం:



తిరువూరులో నామమాత్రంగా ఉన్న ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం

తిరువూరు: గత ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారు. ఆర్డీఓ కార్యాలయం మినహా ఇతర డివిజన్ స్థాయి కార్యాలయాలేవీ ఇంతవరకు ఏర్పాటు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా పునర్విభజన కాకముందు కృష్ణా జిల్లా నూజివీడు డివిజన్‌లో తిరువూరు నియోజకవర్గం ఉండగా, అన్ని డివిజనల్ కార్యాలయాలూ నూజివీడులోనే ఉండటంతో ప్రజలకు వెసులుబాటుగా ఉండేది. 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న నూజివీడులో డివిజన్ స్థాయి కార్యాలయాల్లో పనులు ఒక్క రోజులో పూర్తి చేసుకునే అవకాశం ఉండేది. డివిజన్ కేంద్రమైన తిరువూరులో ఏర్పాటు చేయాల్సిన పోలీస్ ఏసీపీ కార్యాలయాన్ని మైలవరంలో ప్రారంభించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ఉద్దేశ్యమేమిటో అర్థం కాని పరిస్థితి.

గన్నవరంలో రవాణాశాఖ కార్యాలయం

తిరువూరు డివిజన్‌లోని మోటారు వాహనాల యజమానులు, డ్రైవర్లు లైసెన్సులు పొందడానికి, రెన్యువల్‌కు, వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర పనుల నిమిత్తం రవాణా శాఖ కార్యాలయానికి 100 కిలోమీటర్ల దూరం వెళ్లక తప్పదు. గతంలో నూజివీడు ఎంవీఐ కార్యాలయం పరిధిలోని తిరువూరు నియోజకవర్గంలోని గ్రామాలను తిరువూరు డివిజన్ ఏర్పడిన తర్వాత ఇక్కడ రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేయకపోవడంతో గన్నవరం ఎంవీఐ కార్యాలయానికి అనుసంధానం చేశారు. తిరువూరు ప్రాంతం నుంచి కనీసం బస్సు సదుపాయం కూడా లేని గన్నవరానికి వెళ్లడం సామాన్యులకు వీలుకాని పరిస్థితి. పైగా ఒక రోజులో ఆ కార్యాలయంలో పనులు జరగక 2, 3 సార్లు తిరగాల్సి వస్తోందని వాహన చోదకులు వాపోతున్నారు. తిరువూరులో ఎంవీఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

డివిజినల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పటికో?

తిరువూరులో అన్ని శాఖల డివిజినల్ కార్యాలయాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు ప్రయత్నించకపోవడంతో ఒక్కో కార్యాలయం ఒక్కొక్క డివిజన్‌లో ఉన్న కారణంగా ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. వెంటనే ఇక్కడే అన్ని కార్యాలయాలూ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్యాలయాలున్నా ప్రయోజనం శూన్యం

డివిజన్ స్థాయి కార్యాలయాల ఏర్పాటులో భాగంగా ఉప విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని గదిలో ప్రారంభించారు. నందిగామ డీవైఈఓకు ఇక్కడ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించగా ఇంతవరకు ఒక్కసారి కూడా ఆయన తిరువూరు రాలేదు. ఆఫీసు సిబ్బందిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇద్దరిని ఉపయోగించుకుంటున్నప్పటికీ ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదు. ఇక్కడ డీవైఈఓ కార్యాలయం ఉన్నా తిరువూరు డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు సమావేశాలకు, వివిధ పనులకు 50 కిలోమీటర్ల దూరంలోని నందిగామ వెళ్లక తప్పని పరిస్థితి. తిరువూరు డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీఓ) గా నియమితులైన శ్యామలకు 100 కిలోమీటర్ల దూరంలోని విజయవాడ డివిజన్‌లో అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారంలో ఒకటి, రెండు రోజులు కూడా ఇక్కడ విధులు నిర్వహించే అవకాశం ఉండట్లేదు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని డీడీఓ కార్యాలయం అలంకారప్రాయంగా మారింది.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



మైలవరం: పేదల సంక్షేమానికి ఆద్యుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. రెడ్డిగూడెంలో ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. రెడ్డిగూడెం సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, అన్నదానం చేశారు. తొలుత స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ కూటమి సభ్యులు పాల్గొన్నారు. మైలవరంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎస్వీఎస్ కల్యాణ మండపంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు లంకా లితీష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ద్వారకా తిరుమల దేవస్థానాల చైర్మన్, మైలవరం జమీందారు ఎస్వీ సుధాకరరావు తనయుడు ఎస్వీ నివృతరావు పాల్గొన్నారు. చంద్రాల గ్రామంలో సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

అక్రమంగా తరలిపోతున్న వృక్ష సంపద



చెవుటూరు శివారులో వాగు పోరంబోకు భూమిలో ఉన్న వేప చెట్టును నరుకుతున్న కూలీలు



వాగు పోరంబోకు భూమిలో గతంలో నరికిన వేప చెట్లు (ఫైల్)

- వాగుల్లో చెట్లను నరికి తరలిస్తున్న అక్రమార్కులు
- కన్నెత్తిచూడని ఇరిగేషన్, రెవెన్యూ, అటవీశాఖ అధికారులు
- కలప అక్రమ రవాణా వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం

జి.కొండూరు: అధికార పార్టీ పెద్దల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మట్టి, నీరు, చెట్టు, పుట్ట అనే తేడా లేకుండా సహజ వనరుల దోపిడీలో పోటీపడుతున్నారు. జి.కొండూరు మండల పరిధి చెవుటూరు గ్రామ శివారులోని వాగు పోరంబోకు భూమిలోని టేకు, వేప చెట్లను విడతల వారీగా నరికి అక్రమంగా తరలిస్తున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే..చెవుటూరు గ్రామ శివారులో కాకుమాను శ్రీనివాసరావు, కిలారు చిత్రజ పేర్లతో ఉన్న సర్వే నంబరు 60/2లో గల మామిడి తోట చుట్టూ ఉన్న 252 టేకు చెట్లను నరికి తరలించేందుకు టింబర్ డిపో నిర్వాహకులు గతంలో అనుమతి పొందారు. అయితే ఈ మామిడితోటలో వాగు పోరంబోకు భూమి కూడా కలిసి ఉంది. ఈ భూమిలో ఉన్న 32 టేకు చెట్లను అనుమతి లేకుండానే నరికి తరలించారని ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అంతటితో ఆగకుండా ఇదే వాగు పోరంబోకు భూమిలో ఉన్న వేప చెట్లను సైతం గతంలో నరికి తరలించగా.. మిగిలిన చెట్లను నరికి తరలించేందుకు శనివారం పనులను ప్రారంభించారు. ఈ చెట్ల నరికివేత వెనుక జి.కొండూరుకు చెందిన ఓ ప్రముఖ టీడీపీ నాయకుడి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నరికిన టేకు, వేప చెట్ల కలపను ఏలూరు జిల్లాకు చెందిన ఓ టీడీపీ ఎమ్మెల్యే తమ్ముడి టింబర్ డిపోకి తరలిస్తున్నట్లు సమాచారం. వాగులో ఉన్న చెట్లను నరికి బహిరంగంగా తరలిస్తుంటే ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ శాఖాధికారులు కన్నెత్తి చూడకపోవడంపై చెవుటూరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం



మూలపాడులో చెత్త, వ్యర్థాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సునీత శర్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు



మైలవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, పంచాయతీ సిబ్బంది

ఇబ్రహీంపట్నం: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దూరమవుతాయని ఎంపీడీఓ సునీతశర్మ, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు అన్నారు. మూలపాడు, గుంటుపల్లి గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను ఎత్తివేసి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు, ఇతర వ్యర్థాలు ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి చింతల భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మైలవరం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ అనూరాధ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మైలవరంలో అధికారులు, పంచాయతీ సిబ్బందితో శనివారం ర్యాలీ నిర్వహించి స్థానిక బస్‌స్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి, సర్పంచ్ జి. మంజుభార్గవి, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ రఫీ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. చంద్రాల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి, మాజీ ఎంపీపీ జి.గంగాధరరావు రహదారుల వెంట మొక్కలు నాటారు. పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. మండలంలోని ముర్సుమల్లి, చంద్రగూడెం, పుల్లూరు, పొందుగల తదితర గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రలు జరిగాయి.

స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ..

ఆంజనేయపురం(తిరువూరురూరల్): ఆంజనేయపురంలో శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుతామని సర్పంచి మామిడి కుటుంబరావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శి తేనె నరేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు: కాలుష్య సమస్యలు తొలగించి గ్రామాలను పచ్చదనం వైపు పయనింపజేసే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి నాంది పలికామని ఎంపీడీఓ జి.రాణి అన్నారు. అన్ని గ్రామ సచివాలయాల వద్ద సర్పంచ్‌ల అధ్యక్షతన శనివారం కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి మొక్కలు నాటారు. ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ పి.గంగాధర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



ఆంజనేయపురంలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచి, గ్రామస్తులు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

విద్యుదాఘాతంతో దేవుని ఆవు మృతి



మైలవరం: జి.కొండూరులోని చెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో విద్యుదాఘాతంతో దేవుని ఆవు శనివారం మృతిచెందింది. ఆవు ఆలయం సమీపంలోని ట్రాన్స్‌ఫారమ్ వద్ద మేత మేస్తూ ఎర్త్ కోసం ఏర్పాటు చేసిన ఇనుప వైర్‌లకు తల రుద్దుకుని విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాన్స్‌ఫారమ్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖాధికారులు స్పందించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

జేవీవీ డైరీ ఆవిష్కరణ



జేవీవీ డైరీ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ మాధురి

తిరువూరు: జన విజ్ఞాన వేదిక రూపొందించిన నూతన సంవత్సర డైరీని తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె. మాధురి శనివారం ఆవిష్కరించారు. ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు, మూఢ నమ్మకాలను పారదోలేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరికృష్ణ, జిల్లా కార్యదర్శి రాంప్రదీప్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

23న మండల పరిషత్ సమావేశం

ఆగిరిపల్లి: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోళ్ల అనూష అధ్యక్షతన ఈనెల 23న నిర్వహిస్తామని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆనంద్‌బాబు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

గ్రామానికి సమీపంలోనే ఇళ్ల స్థలాలివ్వాలని వినతి

ముసునూరు: ముసునూరు గ్రామ సమీపంలోనే పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథిని కోరారు. ఈ మేరకు శనివారం ఆయన గ్రామ పార్టీ నేతలతో కలిసి మంత్రికి క్యాంపు కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. పేదల నివేశన స్థలాల కోసం వేగంగా చర్యలు చేపట్టాలని ఆయన మంత్రిని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల యూత్ కార్యదర్శి మానికల గంగాధర్, సభ్యులు బాబూరావు, ఏసుబాబు, కిశోర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్షకు 195 మంది గైర్హాజరు

తిరువూరు: జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశానికి శనివారం జరిగిన పరీక్షకు తిరువూరులో 195 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా 60 మంది, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 240 మందికి 115 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. నవోదయ విద్యాలయ అధ్యాపకురాలు శాంతిశ్రీ, తిరువూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీఎస్ఎన్ రాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలక్ష్మి పరీక్షలను పర్యవేక్షించారు.











ప్రకటన

[illegible]

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం



తిరువూరు: స్థానిక చంద్రమౌళీశ్వరాలయంలో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. త్యాగరాజ గాన కళా సమితి ఆధ్వర్యంలో గత 71 సంవత్సరాలుగా సంప్రదాయబద్ధంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో మొదటి రోజు త్యాగరాజస్వామి నగరోత్సవం, సిద్ధిబుద్ధి సమేత గణపతి కల్యాణం, చిత్రాల నారాయణ, ఆలీసాహెబ్‌ల నాదస్వర కచేరీ, కోటి శాస్త్రి, కొల్లిపర శ్వేత, శ్యామా, సోమయాజుల ఉషామాధురి, నిహారికల పంచరత్న గానం, బుర్రా పద్మనాభశర్మ హరికథా గానం కార్యక్రమాలు జరిగాయి. గాన కళా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కాసులనాటి సుబ్రహ్మణ్య శాస్త్రి, మురుకుంట్ల సీతారామలింగేశ్వరశర్మ పర్యవేక్షించారు.

పీఎం ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మైలవరం: నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా ఉపాధి కల్పనాధికారి డి. విక్టర్ బాబు, మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి శనివారం తెలిపారు. టెన్త్, పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ కోర్సులు పూర్తి చేసి 21 నుంచి 24 సంవత్సరాల వయస్సులోపు వారు శిక్షణకు అర్హులన్నారు. శిక్షణకు ఎంపికైన వారికి స్టైఫండ్ అందజేయడంతో పాటు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ద్వారా కవరేజ్ కూడా కల్పిస్తామన్నారు.
ఆసక్తి గల యువత వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఈ నెల 21వ తేదీ లోగా వివరాలు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు సెల్: 82477 66718, 97000 92606 నంబర్లను సంప్రదించాలన్నారు.

























